# నాన్నయ్యా!

## కోడూరి శ్రీరామమూర్తి

**బాలవాక్కు బ్రహ్మవాక్కు. కానీ బాలమనసు వెన్నమనసు. ఏ మనసుకానీ, పసివారి హృదయం తల్లిపై ప్రేమతో నిండిపోతుంది. కన్నతల్లికి ఏదైనా అవుతుందంటే, పసివారు తల్లడిల్లిపోతారు. ప్రపంచాన్నే శపించేస్తారు.**

"నీకు తమ్ముడు కావాలా, చెల్లెలు కావాలా?" అని అడిగితే శంకరం తడుముకోకుండా తమ్ముడే కావాలని సమాధానం చెప్పేవాడు.

శంకరానికీ విషయంలో ఇంతటి స్థిరనిశ్చయం రావడానికి కారణం, ఆ కోరిక వాడిలో ఏడాదిగా రగులుతూండడమే.

పోయిన వేసవికి నరసింహంబాబాయివాళ్ళూ వచ్చారు. నరసింహం యూనివర్సిటీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. వేసవికాలం లెక్చరర్లకి వెచ్చటి పండుగ కాబట్టి సరదాగా కాలక్షేపం చేయడానికి కుటుంబంతో సహా రాజమండ్రి వచ్చాడు.

నరసింహానికి సినిమ్రదీల్లాంటి ఇద్దరు పిల్లలున్నారు. పెద్దవాడి పేరు శ్రీధర్. చిన్నవాడి పేరు గిరిధర్. శ్రీధర్ పుట్టిన మరుసటి సంవత్సరమే గిరిధర్ పుట్టాడు. వయస్సులో పెద్ద తేడా లేకపోవడంవల్ల ఇద్దరూ సుమారు ఒక్కలాగానే ఉండేవారు. ఇద్దరూ ఒకేరకం, ఒకేరంగు చొక్కా, లాగూ వేసుకొనేవాళ్ళు. జోళ్ళు, సాక్సుకూడా ఒకేరంగూ, ఒకేరకమూను. ఇద్దరి వస్తువులు ఒకేలాగ ఉండకపోతే జుట్టూ, జుట్టూ పట్టుకుని గోలచేస్తారని వాళ్ళ నాన్న తన జాగ్రత్తలో తను ఉండేవాడు. అయినా తన్నుకోడాలు, రక్కుకోడాలు తప్పేవికావు. ఎంత దెబ్బలాడుకున్నా, మరోక్షణంలో వాళ్ళు మళ్ళీ మామూలైపోయేవారు.

కవలపిల్లల్లాగా ఉండే బాబాయి పిల్లల్ని చూస్తూంటే శంకరం అదోరకమయిన అసూయతో బాధపడేవాడు. తనకూ ఓ తమ్ముడుంటే ఎంత బాగుంటుంది! అన్న కోరిక వాడికి ఆ రోజుల్లోనే అంకురించింది.

"నాన్నా, నాకు తమ్ముడు కావాలి" అని శంకరం ఆప్యాయంగా తన కోరిక బయటపెట్టినప్పుడు పేపరు చదువుకుంటున్న వాళ్ళ నాన్న, "ఏమో, నాకు తెలియదు. అమ్మనడుగు" అని తప్పించుకున్నాడు. అక్కడే ఉన్న వాళ్ళమ్మ ఈ మాటలు విని, "మీది మరీ బడాయి" అంది సిగ్గుతో అన్యాపదేశంగా.

వంటగదిలో వంకాయలు తరుగుతున్న నరసమ్మ మాత్రం ఈ మాటలు విని "ఎంత చల్లని మాటన్నావు నా తండ్రీ" అంటూ శంకరాన్ని తెగ ముద్దు పెట్టుకుని మెచ్చుకొంది. నరసమ్మ వాళ్లింట్లో పనిమనిషే అయినా, చాలాకాలంగా ఉన్నందున ఇంట్లో మనిషిలా అయిపోయింది.

ఆ ప్రస్తావన అప్పట్లో అంతటితో ఆగిపోయినా, శంకరంలో మాత్రం ఆ కోరిక పెనుతుపానులా పెంరేగుతూనేఉంది. హఠాత్తుగా దేవుడు ప్రత్యక్షమై "నరుడా, ఏమి నీ కోరిక?" అని అడిగితే, "నా కో తమ్ముణ్ణి ఇయ్యి" అనే పరిస్థితికి వచ్చాడు శంకరం.

అలాంటి పరిస్థితుల్లో వాళ్ళమ్మను చూడ్డానికి వచ్చిన పక్కింటి పిన్నిగారో, ఎదురింటి ప్లీడరుగారి భార్యో, "నీకు తమ్ముడు కావాలా, చెల్లెలు కావాలా?" అని అడిగితే, శంకరం తడుముకోకుండా సమాధానం చెప్పడంలో ఆశ్చర్యం ఏముంది?

కొడుకు అభిప్రాయాలు గ్రహించి శేఖరం—అంటే వాళ్ళ నాన్న—ఒకటి రెండుసార్లు కేకలుకూడా వేశాడు. "తప్పు. చెల్లెలు కావాలని చెప్పు. చెల్లెలయితే ఇంచక్కా ఫ్రాక్ వేసుకుంటుంది. రిబ్బను పెట్టుకుంటుంది. చేతులకి చిన్నచిన్న గాజులు వేసుకుంటుంది. బాబ్డ్ హెయిర్‌తో ఎంతో ముద్దొస్తూ ఉంటుంది—తెలుసా? చెల్లెలు కావాలని కోరుకోవాలి" అని కొడుకును మంచి మార్గంలో మళ్ళించబోయాడు. "బాలవాక్కు బ్రహ్మవాక్కు" అని బహుశా శంకరం వాళ్ళ నాన్న భయపడి ఉంటాడు.

కాని, కొడుకు తండ్రి మాట లక్ష్యపెట్టేవాడు కాడు.

"ఉహూఁ! నాకు తమ్ముడే కావాలి" అని మారాం చేసేవాడు.

ఇదంతా చూచి నళిని—అంటే శంకరం వాళ్ళమ్మ—విరగబడి నవ్వేది.

"బాగుంది. అక్కడికి ప్రపంచమంతా బాదిగాడి ఇష్టప్రకారమే నడిచిపోతున్నట్టు ఏమిటా గొడవ? అయినా ఎవరయితేమాత్రమేమిటి?"

నళిని సమాధానానికి శేఖరం ఉడుక్కునేవాడు. కోపం వచ్చిన అందమైన ఆడపిల్లలాగా మూతి ముడుచుకుని పేపర్లో ముఖం దాచుకునేవాడు.

శంకరం విజయగర్వంతో వాళ్ళమ్మవైపు దరహాస వదనంతో చూచేవాడు.

ఇలా కొన్నాళ్ళు గడిచాయి.

* * *

ఒకరోజు శంకరం స్కూలునించి ఇంటికి వచ్చేసరికి లేడీడాక్టర్ సరోజ వాళ్ల నాన్నతో ఏదో అంటూంది.

"మిస్టర్ శేఖర్, ఈ పరిస్థితుల్లో డెలివరీ కొంచెం కష్టంకావచ్చు. అయినా, ఫర్వాలేదనుకోండి. మన జాగ్రత్త మనం తీసుకుంటాం. ఆపైన దేముడున్నాడు."

శేఖరంలో తడబాటు కలిగింది. అతడి గొంతుక వణకుతూంది.

"మీమీదే బాధ్యత అంతా ఉంచుతున్నాను."

లేడీడాక్టర్ గంభీరంగా నవ్వింది. "ఐ విల్ డూ మై బెస్ట్."

డాక్టర్ కారు కదిలిపోయింది. శూన్యంలోకి చూస్తూ శేఖరం కాస్సేపు అలాగే నిలబడిపోయాడు. అప్పుడే కోపంతో చూస్తున్న శంకరాన్ని చూసి శేఖరం, "పదరా, బాబూ. రేపు నరసమ్మ నీకోసం బిస్కెట్ తయారు చేసింది. వెళ్ళి తిను."

నాన్న గొంతు చిత్రంగా ధ్వనించింది శంకరానికి.

మాట్లాడకుండా నరసమ్మదగ్గరికి వెళ్ళాడు.

నరసమ్మ వాడినిచూసి గట్టిగా అంటూంది: "ఆడదానికి పురుడు అంటే మరో జన్మ. దేవుడి దయవల్ల గడిచి గట్టెక్కాలి."

నరసమ్మ మాటలు వాడికి అర్థంకాలేదు. కాని, ఇంటిలో ఏదో మార్పు వస్తున్నట్టు మాత్రం అర్థం చేసుకోగలిగాడు.

మరునాడు పొద్దుట శంకరం లేచేసరికి పాకలో గంగి ఏడుస్తూ నరసమ్మతో చెబుతూంది:

"ఇంతకన్న ఇంకా ఘోరం జరుగుతుందనుకోలేదు, నరసమ్మగారూ. తల్లిపిల్లా ఎంతో మురిసిపోయాను. కాని, అనుకోకుండా అన్యాయం జరిగిపోయిందమ్మ గారూ."

గంగి కోడలు పురుడు రావడం కష్టమై చచ్చిపోయింది. ఇది వింటూనే శంకరం నిశ్చేష్టుడైపోయాడు. అప్పుడప్పుడే వాడికి డాక్టరు మాటల్లో, అంతరార్థం, నరసమ్మ నిట్టూర్పుల్లోని ఆంతర్యం అర్థం కాసాగాయి. 'అయితే, అమ్మకుకూడా . . . ఆలోచించలేకపోయాడు శంకరం.

## 2

ఒకవేళ అమ్మ చచ్చిపోతే . . .

ఆ ఆలోచనే దుర్భరమైంది శంకరానికి.

అప్రయత్నంగా వాడి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అమ్మ చచ్చిపోతే, తన గతి యేం కావాలి? ఏమైపోతాడు తను? సమాధానం తెలియని ప్రశ్నలతో వాడి హృదయం బాధతో విలవిల్లాడిపోయింది. గొంతుక పిడచకట్టుకుపోయింది.

సాయంత్రం అయిదయింది. నీరెండలు ప్రసరిస్తున్నాయి. సాయంత్రం అయిందేమో మార్కెట్లో సందడికూడా ఎక్కువగానే ఉంది. ఇంతలో ఆ సందడినీ చీల్చుకుంటూ బాజాలు వినబడుతున్నాయి.

మేడమీది కిటికీలోంచి నిర్లిప్తంగా కిందికిచూశాడు శంకరం.

అవి పెళ్ళిబాజాలు కావు. సినిమాబాజాలూ కావు.


ఆర్ఫనేజీ పిల్లలు బాండ్ వాయిస్తూ వెళుతున్నారు.

ఆర్ఫనేజీ! ఈ మాట చాలా భయంకరంగా వినిపించింది శంకరానికి.

ఈ ఆర్ఫనేజ్ పిల్లలు ఒకటి రెండుసార్లు వాళ్ళ ఇంటికికూడా వచ్చి చందా అడిగారు. ఈ పిల్లలు ఎందుకిలా బాండువాయిస్తూ తిరుగుతున్నారని అడిగితే అర్థం చెప్పాడు వాళ్ళ నాన్న "పిల్లలంతా దిక్కులేని పిల్లలు. వీళ్లకు అమ్మా, నాన్నా లేరు" అని.

వాళ్ళని చూస్తే ఎంతో జాలివేసింది. మనస్సంతా బాధతో కెలికినట్లనిపించింది. పాపం, వీళ్ళకి అన్నం ఎవరు పెడతారు? స్కూలుకు ఎవరు పంపిస్తారు? ఆ పసిహృదయం వాళ్ళ బాధను అర్థంచేసుకో గలిగింది. వాళ్ళకు లేని ఆప్యాయతను, ఆదరణను గుర్తుపట్టగలిగింది.

వీళ్లను చూస్తూంటే తనకి ఆ రోజు సంఘట



జ్ఞాపకంవచ్చింది. అమ్మ చచ్చిపోతే తను వీళ్ళలాగా అయిపోతాడా?

ఛ! తనెందు కలా అవుతాడు? తనకు నాన్న ఉన్నాడుగా! మళ్ళీ మనస్సు ఎదురుతిరిగింది.

నాన్నలు మంచివాళ్ళు కారు. లోకంలో నాన్న లందరు అమ్మలు ఉన్నప్పుడే మంచివాళ్ళుగా ఉంటారుట.

పక్కింటి పార్వతమ్మగారి అబ్బాయి సంగతి జ్ఞాపకం వచ్చింది. గోపీ తన క్లాస్‌మేట్. గోపీ వాళ్ళమ్మ చచ్చిపోగానే, వాళ్ళ నాన్న మళ్ళీ పెళ్ళిచేసుకున్నాడు. సవతితల్లి గోపీని యమయాతనలు పెడుతూంది. వాడిని ఎప్పుడూ తిట్లతో దీవిస్తూంది. బాంధువాళ్ళతో తిరక్కపోయినా, అనాథగానే ఉన్నాడు గోపీ. అప్పుడప్పుడు కన్నీళ్ళు తిరిగే కళ్ళతో, “ఏకేరా, శంకరం? నీకు ఇంచక్కా అమ్మ ఉంది. నువ్వెంతో అదృష్టవంతుడివి” అంటూండేవాడు. అలా అంటున్నప్పుడు బాధతో వాడి గొంతుక కంపించేది.

గోపీ జ్ఞాపకంవచ్చాడు. ఒక్కసారిగా ఏడుపు వచ్చింది. ఇక తనకు జీవితంలో ఆప్యాయత ఉండదు. ఆదరణ ఉండదు. తను అనాథ అయిపోతాడు. “ఆకలి లేదు. అన్నం తినను” అంటే బ్రతిమాలి, బుజ్జగించి అన్నంపెట్టేవాళ్ళు ఉండరు. కొత్త బట్టలు కావాలని అల్లరిపెడితే నిమిషాలమీద నాన్నను బజారు పంపించి, బట్టలు తెప్పించి ముద్దుచేసేవాళ్ళు ఉండరు. నాన్న ఎప్పుడయినా కసురుకొని కొట్టబోతే అడ్డుపడేవాళ్ళు ఉండరు.

రాబోయే సవతితల్లి తనమీద ఎన్నెన్నో నేరాలు చెబుతుంది. నాన్నచేత తనను కొట్టిస్తుంది. ఇంట్లోంచి గెంటిస్తుంది.

బాధతో వాడి హృదయం మూలిగింది. కన్నీళ్ళు కాల్వలై ప్రవహించాయి. ‘అమ్మా. . . అమ్మా. . . నాకు అమ్మ కావాలి. . . అమ్మ చచ్చిపోకూడదు. . . అమ్మ చచ్చిపోకూడదు. . .’ వాడి చిన్నిహృదయంలో ఆ మాటలు ప్రతిధ్వనించాయి.

అప్రయత్నంగా వాడికి ఇంతటి వ్యథకు కారణభూతుడయిన పుట్టబోయే తమ్ముడిమీద విపరీతమయిన కోపం ముంచుకువచ్చింది. ‘తమ్ముడొస్తాడు, తమ్ముడొస్తాడు. వాడితో తను సరదాగా ఆడుకోవచ్చు.

( తరువాయి 34 వ పేజీలో )



శుభ వార్త

శరీరంలో ఏభాగంలో నైనా ఏ పేరైనా ఎన్నాళ్ళనుండి బాధ పడుతున్నా, అన్ని మొండి వ్యాధులకు నాడీవైద్యులు డాక్టర్ N. S. రావుగారు తెలుపుండి. మీ సమీప పట్టణపు స్టాంపు వేసి కొరకు వ్రాయండి.

రాఘవ్ ప్రొడక్ట్సు,
హైదరాబాద్-4. ఫోన్: 38498

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
60 సంవత్సరములనుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు 17

# కాశ్మీర్ బొకె టాల్కంతో గంటల తరబడి పరిమళవంత ముగాను తాజాగాను వుండండి

పూలవలె తాజాగాను పరిమళంగాను వుండే కాశ్మీర్ బొకె టాల్కం మిమ్మల్ని సువాసనతో నింపుతుంది. దాని చల్లదనాన్ని, పూలరేకులలాంటి మృదు స్పర్శను, మనోరంజకమైన పరిమళాన్ని మీ చుట్టు ప్రక్కలంతా అనుభవించండి. గంటల తరబడి కూడా ఎక్కువ సేపు నిలచే కాశ్మీర్ బొకె టాల్కం పరిమళము పూల మేఘము వలె మిమ్మల్ని ఆవరించి నట్లుగా అనుభూతిని పొందుతారు.




కాశ్మీర్ బొకె టాల్కం అద్భుతమంగా సౌందర్యపరచే టాల్కం మాత్రమే కాదు. అది బిడ్డలకొరకు కూడా అద్భుతమైనది. మీ ఇద్దరూ ఉపయోగించగలిగే ఒకే పౌడర్ అందుబాటులో ఉండడం చాలా మేలు.

## కాశ్మీర్ బొకె

పురుషులు అమితంగా ఇష్టపడే పరిమళమైన టాల్కం పౌడరు

కాల్గేట్ వారి ఒక నాణ్యమైన ఉత్పత్తి

CB.8.21 TEL.


(31 వ పేజీ తరువాయి)

తను టామీతో ఆడుకొంటూంటే చూచి ఇంతక్కా బోసినోటితో నవ్వుతాడు, "అన్నయ్యా", "అన్నయ్యా" అంటూ సరదాగా పిలుస్తాడు' అనుకుంటూ ఇన్నాళ్ళూ ముచ్చటపడిన శంకరం, "తమ్ముడు" అనే మాట తలుచుకొనేసరికి, వాడొక విలన్ అయినట్టుగా భావించు కోసాగాడు.

'నాకు తమ్ముడొద్దు . . . నాకు తమ్ముడొద్దు... ఆడుకోడానికి టామీ ఉంది. ఇంతక్కా బలే వరిగెడు తుంది . . . ఈ తమ్ముడొద్దు . . . నాకు అమ్మే కావాలి . . . నాకు అమ్మే కావాలి.'

కన్నీళ్ళు తుడుచుకుని దేవుడి గదిలోకి పరిగెత్తాడు శంకరం. పూజ గదిలో గోపాలకృష్ణుడు చిరునవ్వుతో దర్శనమిచ్చాడు శంకరానికి. పక్కన దీపపు ప్రమిదలో దీపం వెలుగుతూంది. దీపపు కాంతి కిరణాలు గోపాలకృష్ణుని ముఖంమీద పడుతున్నాయి.

తను ఇంత బాధపడుతూంటే ఎంత హాయిగా నవ్వుతున్నాడు దేవుడు? కోపంవచ్చింది శంకరానికి. అయినా, తన కోపాన్ని తనలోనే అణుచుకొని దేవుణ్ణి ప్రార్థించాడు శంకరం.

"భగవాన్! నాకు తమ్ముడొద్దు. అమ్మే కావాలి. తమ్ముణ్ణి వెనక్కు తీసుకుపో. తమ్ముడొస్తే అమ్మ ఉండదు, అమ్మ ఉంటే తమ్ముడు ఉండడు. కానీ . . . కానీ . . . నాకు అమ్మే కావాలి. తమ్ముడొద్దు."

ఆ పసిహృదయం ఆవేదనతో అటమటించింది

బాల గోపాలకృష్ణుడు శంకరం ప్రార్థనను ఆలకించాడో లేదోకాని, గాలికి దీపం ఆరిపోయింది.

పూజామండపం చీకటైపోయింది.

దీపం ఆరిపోవడం అశుభమని అమ్మ అంటూండగా ఎన్నోసార్లు విన్నాడు శంకరం.

వాడిలో అనుమానం ధృఢమైపోయింది.

దేవుడు తన మొర ఆలకించలేదు. అమ్మ చచ్చిపో తుంది. తను దిక్కులేనివాడైపోతాడు. ముఖాన్ని రెండు చేతులతో కప్పుకుని వలవలా దుఃఖించాడు శంకరం అలా అక్కడే వాడికి నిద్రపట్టేసింది.

"బాబూ, ఇక్కడ పడుకున్నావా? నీకోసమని ఇల్లంతా చూస్తున్నాను." నరసమ్మ పిలుపులో ఈ లోకానికి వచ్చాడు శంకరం.

నరసమ్మను చూచి, కన్నీళ్ళు తిరిగే కళ్ళను నలుపుకుంటూ వణికే ఏడుపుతో "అమ్మ . . . అమ్మ . . . " అన్నాడు.

"అమ్మకేం ఫరవాలేదుగానీ, నువ్వు కాస్త అన్నం తిను. పెదబాబు డాక్టరుదగ్గిరకి వెళ్ళాడు. నువ్వు అన్నం తిని పడుకుంటే మా పని కాస్త తగ్గినట్టవు తుంది."

* * *

రాత్రి శంకరానికి నిద్రపట్టలేదు. వాడి కళ్ళముందు ఏదో భయంకరమైన సంఘటనలు కదలాడుతున్నాయి.


నిజానికి నళిని పరిస్థితికూడా ఏం బాగాలేదు. ఒకరికి ఇద్దరు డాక్టర్లు వచ్చినప్పటికి కూడా పరిస్థితి ఏమవుతుందో చెప్పలేకపోతున్నారు.

ఇక శేఖరం పరిస్థితి చెప్పనక్కరలేదు. కాలగమన మంతా ఆగిపోతున్నట్టు, ఏదో విపత్తు రానున్నట్టు అనుభూతి పొందసాగాడు.

చివరకు రావలసిన సమయం రానే వచ్చింది. శంకరానికి తమ్ముడు పుట్టాడు.

రాయలసీమ నటనారత్నం

# రొద్దం రాజారావు



శ్రీ కృష్ణదేవరాయ ఏలిన రతనాలసీమ రాయలసీమలో పుట్టి, శక్తికొలది కళాసేవచేసి, అపర కృష్ణదేవరాయ అనిపించుకున్న శ్రీ రొద్దం రాజారావుగారు చరితార్థులు.

రాయలసీమలో ప్రసిద్ధిగాంచిన చారిత్రక నగరం పెనుగొండ. దాని పరిసరాలు ప్రకృతి రమణీయాలు. మనోహరదృశ్యాలతో కూడిన పర్వతసానువులతోనూ, ద్రాక్ష, దానిమ్మ, నిమ్మతోటలతోనూ, ప్రకృతి సంపదలతోనూ విరాజిల్లిన పెనుగొండ రసికజనుల నెందరినో ఉత్తేజపరిచి కళోపాసనకు పురికొల్పింది. అటువంటివారిలో శ్రీ రొద్దం రాజారావుగా రొకరు.

పెనుగొండలో రొద్దంవారి కుటుంబం బహు ప్రసిద్ధమైంది. అది దానధర్మాలకు నిలయం; సంస్కృతీసంపన్నం ఉన్నతప్రమాణంలో దర్జాగా బ్రతికిన కుటుంబం. రొద్దం వెంకోబారావుగారు ప్రసిద్ధ న్యాయవాది. గొప్ప దాత. సర్వసౌఖ్యాలనూ అనుభవించిన మహాభోగి. ఆయన కళాపోషణ అసాధారణమైంది. ఆ కుటుంబంలో 1901 సంవత్సరంలో జన్మించినవాడు రాజారావు.

రాజారావు బాల్యమూ, ప్రాథమిక విద్యాభ్యాసమూ చాలవరకు పెనుగొండలోనే జరిగింది. తరవాత బెంగుళూరు వెళ్ళి గవర్నమెంటు హైస్కూల్లోనూ, సెయింట్ జోసెఫ్ హైస్కూల్లోనూ విద్యాభ్యాసం చేసి స్కూలుఫైనల్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు.

తరవాత అనంతపురం కళాశాలలో చదివి బి. ఎ. పట్టాన్ని పొంది, కొంతకాలం పెనుగొండ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేశాడు. తరవాత చెన్నపట్నంలోనూ, తిరువనంతపురంలోనూ చదివి బి. యల్. డిగ్రీని సంపాదించారు. 1927లో న్యాయవాదవృత్తి నవలంబించి తండ్రిగారితో కలిసి పెనుగొండలోనే ప్రాక్టీసు చేశారు. తరవాత హిందూపురం మారారు.

శ్రీ రాజారావు న్యాయవాదవృత్తిలో ఉన్నప్పటికీ ప్రజాహిత కార్యక్రమాలలోనూ, సాహిత్యసేవలోనూ, సంఘసేవలోనూ విరామం లేకుండా పనిచేసేవారు. నాటి బ్రిటిష్ ప్రభుత్వం వీరికి రావుసాహెబు బిరుదునిచ్చి సత్కరించింది.

శ్రీ రాజారావుగారికి నాటకకళ అంటే ప్రత్యేకమైన అభిమానం. అనేకమంది యువకుల్ని ప్రోత్సహించి అనేక నాటకాలు ఆడించారు. స్వయంగా రంగస్థల మెక్కి అనేక ముఖ్య భూమికల్ని పోషించారు.

రాజారావుగారి సోదరుడు రొద్దం హనుమంతరావుగారుకూడా ప్రసిద్ధ నటుడే. వీరిరువురూ కలిసి అనేక నాటకాలలో నటించారు. వారు ప్రదర్శించిన నాటకాలలో ముఖ్యమైనవి కోలాచలంవారి "విజయనగర పతనం' లో అన్న పఠాను, తమ్ముడు ఆషాబి; ధర్మవరంవారి 'సావిత్రి' లో అన్న సత్యవంతుడు, తమ్ముడు సావిత్రి; 'పాదుకా పట్టాభిషేకం'లో అన్న భరతుడైతే తమ్ముడు కైకేయి; 'ప్రమీలార్జునీయం' లో అన్న అర్జునుడు, తమ్ముడు ప్రమీల; 'చిత్రనళీయం' లో అన్న నలుడు; తమ్ముడు బాహుకుడు, 'కృష్ణరాయ విజయం' లో అన్న శ్రీ కృష్ణదేవరాయలు, తమ్ముడు అన్నపూర్ణ.

ఇవిగాక రాజారావుగారు 'రసపుత్ర విజయం' లో రాజసింహుడు, 'రాణాప్రతాప్' లో ప్రతాపసింహుడు, 'సారంగధర' లో సారంగధరుడు, సొదిరిసంపంగి రామశాస్త్రిగారు రచించిన 'స్థానేశ్వరయుద్ధం' లో పృథ్వీరాజు మొదలైన అనేక భూమికల్ని కడు సమర్థంగా నిర్వహించారు.

శ్రీ పాద కామేశ్వరరావుగారు రచించిన 'చంద్రగుప్త' లో బళ్ళారి రాఘవాచార్యులుగారు చాణక్యుడుగాను, రాజారావుగారు చంద్రగుప్తుడుగాను నటించారు.

1940వ సంవత్సరంలో ఆంధ్ర నాటక కళాపరిషత్తును హిందూపురానికి ఆహ్వానించి నవమ వార్షికోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.

1946 వ సంవత్సరం ఏలూరులో జరిగిన ఆంధ్ర నాటక కళాపరిషత్తుకు రాజారావుగారు అధ్యక్షత వహించారు. హిందూపురంలో రాయలసీమ కళాపరిషత్తు స్థాపించి అనేక సభలు జరిపించి పలువురు కవులను, పండితులను సత్కరించారు. శివభారత కర్తయైన శ్రీ గడియారం వెంకటశేష శాస్త్రులవారికి గండపెండేరం తొడిగారు, రాణాప్రతాపసింహ చరిత్రను రచించిన శ్రీ రాజశేఖర శతావధానిగారికి రత్నకిరీటాన్ని సమర్పించారు.

కళాపోషకుడు, కవిపండిత పక్షపాతి, ప్రసిద్ధ నటుడు, ఉదార చరిత్రుడైన శ్రీ రొద్దం రాజారావుగారు 1950వ సంవత్సరం ఏప్రిల్ నెలలో మైసూరులో సోదరి ఇంట దివంగతులైనారు. ★

మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

---

నిద్రపోయున్న శంకరాన్ని నరసమ్మ లేపుతూంది.

"బాబూ, బాబూ, నీకు తమ్ముడు పుట్టాడు."

నిద్రలోంచి లేచిన శంకరం ఆ వార్త విని నిశ్చేష్టుడైపోయాడు. వాడి కళ్ళల్లో నీళ్ళుకూడా ఆడలేదు.

"మరి . . . అమ్మ . . . అమ్మ . . ."

"అమ్మ ఇక్కడి కెలా వస్తుంది? నిన్ను రమ్మంటూంది."

నమ్మలేకపోయాడు శంకరం. చిత్రంగా వాడి కళ్ళు మెరిశాయి.

"అయితే, మరి అమ్మ చచ్చిపోలేదా?"

"ఛ, అవేం మాటలు?"

శంకరం ఎగిరి గంతేసి అమ్మ ఉన్న గదిలోకి వెళ్ళాడు.

గదిలో నాన్న, అమ్మ, మరి మూడోది . . . కాదు, మూడోవాడు . . . ఎవరు? ఇంకెవరు? తమ్ముడు. వాడు కొత్తగా వచ్చాడు.

తమ్ముడు తనలాగా ఎర్రగా లేడు. కొంచెం నల్లగా ఉన్నాడు.

"పెద్దవాడిది తల్లిపోలిక, చిన్నవాడిది అంతా తండ్రిపోలికే" అంది అక్కడే ఉన్న చుట్టాలామె.

చిలిపిగా నవ్వుతూ భర్తవంక చూసింది నళిని.

శేఖరానికి తన పెళ్ళినాటి రోజులు జ్ఞాపకంవచ్చాయి. పెళ్ళిఅయిన కొత్తలో నల్లటి శేఖరాన్నీ, ఎర్రటి నళినినీ చూసి చుట్టపక్కాలంతా 'కాకిముక్కుకు దొండపండు' అని తెలుగులోనూ, 'బ్యూటీ అండ్ ది బీస్ట్' అని ఇంగ్లీషులోనూ వేళాకోళం చేసేవాళ్ళు.

నళిని నవ్వులో ఆ జ్ఞాపకాలన్నీ తొంగిచూచాయి.

'అమ్మాయి కావాలనుకుంటే అబ్బాయి పుట్టాడు. పైగా, పుట్టిన కుర్రాడు తండ్రిలా నలుపని వేళాకోళం చేస్తూంది' అనుకుంటూ ఉడుక్కున్నట్టు ముఖం పెట్టాడు శేఖరం.

శంకరంమాత్రం ఇవేమీ పట్టించుకోకుండా ఆశ్చర్యంగా, మెరిసేకళ్ళతో తమ్ముణ్ణి చూశాడు.

శంకరం తల నిమురుతూ నరసమ్మ అంది:

"కృష్ణుడు బాబూ! అందుకే నల్లగా ఉన్నాడు. నిన్నరాత్రి ఏడుస్తూ కృష్ణుడు దగ్గర నిద్రపోయావు కదూ, అందుకని నీతో ఆడుకోడానికి కృష్ణుడే వచ్చేశాడు."

తమ్ముడు ఎందుకో ఏడుస్తున్నాడు. వాడు ఏడుస్తున్నా నవ్వుతున్నట్టే ఉంది. చాలాబావున్నాడు. పట్టలేని ఆనందంతో శంకరం కళ్ళల్లో నీళ్ళు కదలాడాయి. చంద్రమండలంలో అడుగిడిన మొదటి మానవుడు కూడా అంతకుమించిన ఆనందాన్ని పొందలేడేమో!

* * *

తెల్లవారింది. ఊరంతా పచ్చని తోరణాలతో కలకలలాడుతూంది. సన్నాయిలూ, డోళ్ళూ, డప్పులూ, ఉట్టికెగిరే ఆటలూ — ఊరంతా ఉత్సాహంగా ఉంది.

కృష్ణాష్టమిని ఊరంతా మహోత్సాహంగా జరుపుకుంటూంది.

ఆ ముందురాత్రే శంకరానికి తమ్ముడు పుట్టాడు. ★